# యేసు ఎవరు?

## Who is Jesus?

రచయిత: పాల్ జిల్‌మర్

by Paul Zilmer

### విషయ సూచిక


యేసునుగూర్చి ఎట్లు తెలుసుకొనగలము? .............

వాగ్దానముచేయబడిన కుమారుడు .............................

కుమారుడు జన్మించెను ............................

బోధకుడైన యేసు .................................

పాపపరిహారార్థబలి .................................

పునరుత్థానము ............................

దేవునికి మానవునికి మధ్యవర్తి ..................................

క్రైస్తవత్వ వ్యాప్తి ......................................

యేసు తిరిగి వచ్చును ............................................

ప్రశ్నలు ........................................................


*ముఖచిత్ర వివరణ:* ముద్రించబడిన యేసునుపోలిన రూపములను తూర్పు, పాశ్చాత్య చిత్రకారులతో వారి వారి సాంప్రదాయ పద్ధతులలో అనేక రూపములుగా చిత్రింపబడియున్నవి. అయినను పరిశుద్ధ గ్రంథములో యేసుయొక్క రూపమునుగూర్చి ఎప్పుడునుకూడ వివరించబడలేదు.


*ప్రకాశకులు ప్రచురణకర్తలు:*

***ప్రింట్‌ల్యాండ్ పబ్లిషర్స్***

***జి.పి. ఒ. బాక్స్ - 159,***

***హైదరాబాదు - 500 001, ఆ.ప్ర., ఇండియ.***


పుస్తకము చివరి పేజిపై చిరునామా లేనియెడల సందేశముల కొరకు పై చిరునామాను సంప్రదించగలరు.

# యేసు ఎవరు?

**Who is Jesus?**

రచన: పాల్ జిల్మర్ – by Paul Zilmer

రెండు వేల సంవత్సరముల క్రితము ఇప్పుడు "ఇశ్రాయేలు" అని పిలువబడు దేశములో నజరేయుడైన యేసు నివసించెను. ఆ దినములలో ఆ దేశము రోమా సామ్రాజ్యములో ఒక భాగమైయుండెను. యేసు అంతగా పలుకుబడి లేనట్టియు చిన్న గ్రామములో చేతిపనిచేయు కుటుంబములో, నామమాత్రమైన విద్యకలిగినవాడుగా ఎదిగెను. అయితే ఆయన బోధలు యావత్ ప్రపంచమునే మార్చెను.

క్రైస్తవ మతము ఆయన మనవలె మానవుడై యుండియు సజీవుడైన దేవుని అద్వితీయ కుమారునిగా ఉండెనని విశ్వాసము మీద ఆధారపడియున్నది. అందువలన ఆయన బోధలు దేవునియొద్దనుండి సందేశములునైయున్నవి. మానవులందరు పాపముచే కళంకమైయున్నారను విషయము ఆయన బోధకు పునాదియైయున్నది. మరియు పాపమునుబట్టి మరణము సంప్రాప్తమైనది. అయితే యేసు పాపములేనివాడై మానవులను పాపమునుండియు, మరణమునుండియు రక్షించుటకు దేవునిచేత పంపబడినవాడు. యేసు మరణించెను. అయితే ఎల్లప్పుడు జీవించుటకు దేవుడాయనను లేపెను. క్రైస్తవ నిరీక్షణ ఏమనగా మనము సదాకాలము ఆయనతోనుండు నిమిత్తము మనమును లేపబడుదుము. "యేసు ఎవరు" అను పేరుగల ఈ చిన్న పుస్తకములో ఆయన పూర్వాపరములు, ఆయన జీవితము మరియు మరణము,ఇప్పుడాయన పాత్ర, భవిష్యత్తులో ఆయన ఏమి చేయబోవుచున్నాడను విషయములు కలిగియున్నవి.

## యేసును గూర్చి ఎట్లు తెలుసుకొనగలము?

**How do we know about Jesus**

క్రైస్తవ మతముయొక్క పవిత్ర గ్రంథము "బైబిలు". బైబిలులో రెండు ప్రధాన భాగములు ఉన్నవి. పాత నిబంధన (హెబ్రీ లేఖనములు) యూదుల పవిత్ర గ్రంథమైయున్నది. అది ప్రపంచ సృష్టి మొదలుకొని క్రీస్తు వచ్చు కాలము వరకు దేవుడు మనయెడల వ్యవహరించిన చరిత్ర కలిగియున్నది. క్రొత్త నిబంధన యేసు క్రీస్తు జన్మ వృత్తాంతము మరియు క్రైస్తవ సంఘ ప్రారంభమును కలిగియున్నది.

బైబిలు మానవాళికి దేవుని సందేశమైయున్నది. ప్రపంచములో దేవుడు ఒక్కడే అనియు ఆయనే సమస్తమును చేసెననియు అది తెలుపుచున్నది. ఆయన కొందరికి తననుతాను ప్రత్యక్షపరచుకొనెను. వారు ఆయనద్వారా నేర్చుకొనినదంతయు వ్రాసిరి. క్రొత్త నిబంధన మరియు పాత నిబంధన వేరు వేరు గ్రంథకర్తలచే వ్రాయబడిన అనేక పుస్తకముల సంపుటి. ఈ గ్రంథకర్తలు దేవునిచే ప్రేరేపింపబడి దేవుడు వారికి బయలుపరచిన వాటిని వ్రాసిరి. కావున గ్రంథకర్తల తలంపులు కాక దేవుడు బయలుపరచినవైనందున బైబిలు దేవుని వాక్యమని పిలువబడుచున్నది.

పాతనిబంధన క్రీస్తుయొక్క క్రియలకుపూర్వాపరమునైయున్నది. అది మెస్సియాగా పిలువబడుచున్న క్రీస్తు పరిచర్యనుగూర్చి అనేక ప్రవచనములు కలిగినది. "క్రీస్తు" మరియు "మెస్సియా" అను మాటలకు అర్థము ఒక్కటే– "అభిషేకించబడిన రాజు". పాత నిబంధనలో ప్రవచింపబడిన మెస్సియే క్రొత్త నిబంధనలో క్రీస్తు అని బయలుపరచబడినది. అందుచే అనేకసార్లు యేసు క్రీస్తు అనియు లేక క్రీస్తు అని మాత్రమే ఉదాహరింపబడెను.

## వాగ్దానము చేయబడిన కుమారుడు

**The Promised son**

బైబిలునందు మొట్ట మొదటి మాటలు ఏమనగా "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది.కా. 1:1). దేవుడు అన్ని రకములైన జీవరాసులను సృజించెను. అంతమందు ఆదాము మరియు హవ్వ అను స్త్రీ, పురుషులను సృజించెను. మొదటి స్త్రీ మరియు పురుషునకు దేవుడు సమస్తమును

దయచేసెను. అయితే "మీరు అవిధేయులైన యెడల చచ్చెదరని" తెలియజేసెను. విచారకరమేమనగా ఆదాము మరియు హవ్వ అవిధేయులైరి. దేవుని పట్ల అవిధేయతయే పాపముగా పిలువబడెను. పాప ఫలితముగా ఆ పురుషుడును స్త్రీయు మరణించవలెనని నిర్ణయమాయెను. అయినను దేవుడు వారికి ఒక వాగ్దానము దయచేసెను. ఆయన వారితో స్త్రీ సంతానమునుండి ఒకరు వచ్చెదరని, ఆయన పాపము మరియు మరణమునుగూర్చిన సమస్యను పరిష్కరించుననియు చెప్పెను.

దేవుడు ఆదాము, హవ్వలను వెంటనే మరణమునకు అప్పగించలేదు, గాని వారు మానవులైనందున కాలక్రమమున మరణించెదరని తెలియజేసెను. వారికి సంతానము కలిగెను. వారినుండియే సమస్త మానవాళి వచ్చెను. వారి సంతానమైన ప్రతి ఒక్కరిలో తప్పిదముచేయు స్వభావమును, పాపమునకు లోనగు మానవ బలహీనతయు వారసత్వముగా పొందిరి. ఆదాము హవ్వల సంతానమైన ప్రతివారును మానవ బలహీనతలు కలిగి కాలక్రమమున చనిపోవలసివచ్చెను.

అనేక తరముల తరువాత అబ్రాహాము అను బహునమ్మకస్థుడైన ఒక మనుష్యుడు వచ్చెను. అబ్రాహాము యొక్క నమ్మకత్వమునకు దేవుడు బహుగా సంతోషించి ఆయనతో నిబంధన చేసెను. ఈ నిబంధన బహు గంభీరమైన వాగ్దానములతో కూడినదైయున్నది.

1. దేవుడు ఈ మనుష్యుని మరియు తన వారసులను ప్రత్యేకపరచి వారిలో కార్యములుచేయ వాగ్దానముచేసెను. అబ్రాహాము యొక్క వారసులు యూదులను దేవుడు తన ప్రజలుగా వారిని ఎన్నుకొనెను.

2. వారితో ఒక కుమారుడు అధిపతిగా ఉండునని వాగ్దానముచేసెను.

3. అబ్రాహాము తాను నివసించుచున్న స్థలములో కోరుకోబడిన కుమారుడును అబ్రాహాము ఇతర వారసులకును దానిని స్వాస్థ్యముగా సదాకాలము ఉండుటకు ప్రమాణము చేసెను.

4. అబ్రాహాముద్వారా సమస్త మానవాళిని ఆశీర్వదించెదనని దేవుడు సెలవిచ్చెను.

5. అబ్రాహాము యొక్కయు ఆయన వారసులకును సదాకాలము తాను దేవుడుగా ఉండునని దేవుడు వాగ్దానము చేసెను.

హవ్వకు వాగ్దానముచేసిన ఈ ప్రత్యేక కుమారుడే అబ్రాహాముకును వాగ్దానముచేయబడిన ప్రత్యేక కుమారుడైయుండెను. ఈ కుమారునిద్వారానే సమస్త ప్రపంచమును జీవించెదనని సెలవిచ్చెను. ఎవరైనను ఒక భూభాగమును స్వాస్థ్యముగా పొందవలసియున్నచో వారు దానియందు ఎల్లప్పుడు నివసించవలసియుండెను. కావున అబ్రాహామునకును, ఆయన ప్రత్యేక కుమారునికిని, మిగతా వారికిని నిత్యత్వముండునని వాగ్దానముచేయబడెను. దేవుడు ఆదాము హవ్వలతో సెలవిచ్చిన రీతిగా ఈ ప్రత్యేక కుమారుడు వాగ్దానము నెరవేర్చబడునట్లు పాపము మరియు మరణము అను సమస్యలను పరిష్కారింపవలసియుండెను.

అబ్రాహాము కుమారుడు ఇస్సాకును, ఇస్సాకు కుమారుడు యాకోబును నమ్మకస్థులునైయుండినందున దేవుడు వారితోను ఈ వాగ్దానములను పునరుద్ఘటించెను. యాకోబు "ఇశ్రాయేలు" అని కూడా పిలువబడెను. అతనికి పన్రెండుగురు కుమారులుండిరి. యాకోబునుండియు అతని కుమారుల నుండియు ఇశ్రాయేలు అను జనాంగము ఉద్భవించెను. వీరు "యూదులని"గూడా పిలువబడిరి.

అనేక తరములు గడచిన తరువాత మరల దేవునికి అతి నమ్మకస్థుడై దేవుని సంతోషపరచిన ఒక మనుష్యుడుండెను. అతని పేరు దావీదు.దేవుడు ఇశ్రాయేలు దేశమునకు దావీదును రాజుగాచేసెను. మరియు అదనముగా కొన్ని వాగ్దానములను కూడా చేసెను. దేవుడు స్త్రీకి వాగ్దానముచేయబడిన ప్రత్యేక కుమారుడు, అబ్రాహాముయొక్క ప్రత్యేక కుమారుడు దావీదునుండి వచ్చునని వాగ్దానముచేసెను. ఈ వాగ్దానము చేయబడిన కుమారుడు గొప్ప రాజుగా

ఉండుననియు, ఇశ్రాయేలు ప్రజలను నిత్యము పరిపాలించుననియు సెలవిచ్చెను. దేవుడు తన ప్రజలపై రాజులను నియమించునప్పుడు వారిని అభిషేకించెడివాడు. ఏర్పరచబడినటువంటి రాజుగా వారి తలలపై నూనెను పోసెడి వారు. అందువలన వాగ్దానముచేయబడిన రాజు "అభిషిక్తుడు" అని కూడా పిలువబడుచున్నాడు. అనగా మెస్సియా అనియు లేక క్రీస్తు అనియు పిలువబడెను.

## కుమారుడు జన్మించెను
### The son is born

క్రొత్త నిబంధన ఈ మాటలతో ప్రారంభమగుచున్నది. అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసు క్రీస్తు వంశావళి.(మత్త. 1:1). యేసు వాగ్దానము చేయబడిన కుమారుడు. ఆయన దేవుని నిమిత్తము అభిషేకించబడిన రాజు. ఆయన పాపమును మరియు మరణమును జయించువాడునైయుండి యావత్ ప్రపంచమునకు దీవెన తెచ్చువాడునైయుండెను.

యేసు అబ్రాహామునుండియు మరియు దావీదు సంతతివాడైయుండి స్త్రీ ద్వారా జన్మించెను. ఆమె పేరు "మరియ" ఆమెకు వివాహము కాకమునుపు ఒక దేవదూత (దైవ వార్తావరుడు) మరియ యొద్దకు పంపబడి ఆమెను మెస్సీయాకు తల్లివగుదువని చెప్పబడెను. తానింకను కన్యకగా వున్నందున ఇది ఏలాగు సంభవించునని ఆశ్చర్యపడెను. దేవదూత– "దేవుని శక్తి నిన్ను కమ్ముకొనుటవలన నీవు గర్భమును ధరించి కుమారుని కందువని" సెలవిచ్చెను. అందువలన ఆయన దేవుని కుమారుడనియు మరియు కుమారుడనియు చెప్పబడెను. ఆయన పేరు రక్షకుడని అర్థమిచ్చు"యేసు" అను పేరున పిలువబడునని దూత చెప్పెను. ఆయన తన ప్రజలను వారి పాపమునుండి రక్షించుననియు మరియు వాగ్దానము చేయబడిన రాజు అనియు చెప్పబడెను.

కొన్ని మతములు తమ దేవతలు మానవులతో లైంగిక సంబంధము కలిగియుండెడి వారని చెప్పుచున్నవి. యేసు క్రీస్తుయొక్క జన్మ విధానము అట్టిది కానేకాదు. సమస్త జీవరాసులను సృజించిన ఒకే ఒక సత్య దేవుడు మరియ గర్భముద్వారా తన కుమారుని కూడా జన్మింపజేసెను. యేసు మరియ యొక్క నిజ కుమారుడును, మరియు దేవుని నిజ కుమారుడైయుండెను. అద్భుతరీతిగా దేవుని ఆత్మ శక్తివలన ఆమె గర్భమున రూపింపబడిన బిడ్డయైయుండెను.

కాల క్రమమున దూత సెలవిచ్చిన రీతిగా కుమారుడు జన్మించెను. ఈ శుభవర్తమానమును ఒక దూతల సమూహము ప్రచురపరచెను. మానవ చరిత్రలో గొప్ప సంఘటనకు ఇదియే ప్రారంభము. "యేసు" అను ఈ మనుష్యునిద్వారా దేవుడు మానవ రక్షణార్థమై ఒక మార్గమును కలుగజేయ నిశ్చయించెను.

మరియ, యోసేపు అను ఒక మనుష్యునికి వివాహము నిమిత్తమై ప్రధానము చేయబడియుండెను. యోసేపు మరియను వివాహముచేసుకొని యేసును కూడా తమకు ఆ తరువాత కలిగిన పిల్లలవలె సామాన్యమైన రీతిలో ఆయనను పెంచిరి. యోసేపు వడ్లవాడైయుండినందున యేసు ఆ వృత్తిని నేర్చుకొని పెరిగి పెద్ద వాడాయెను. ఆయన తానెవరన్నది తన తల్లిద్వరాను, హెబ్రీ లేఖనములద్వారాను తెలుసుకొనెను.

యేసు ముప్ఫై ఏండ్ల వయస్సువాడైనప్పుడు తన గొప్ప పనిని ప్రారంభించెను.

## బోధకుడైన యేసు
### Jesus the teacher

మనము చెప్పుకొనిన రీతిగా యేసు మెస్సియా మరియు అభిషిక్తుడునై యుండెను. అయితే పురాతన కాలములో రాజులు అభిషేకింపబడిన రీతిలో నూనెతో అభిషేకింపబడలేదు. దేవుడు, పరిశుద్ధాత్మ అని పిలువబడు తన శక్తిచే యేసును అభిషేకించెను. ప్రకృతి శక్తులన్నిటి మీదను ఆయనకు అధికారమివ్వబడెను. తాను దేవుని కుమారుడనని నిరూపింపబడునట్లుగా రోగులను స్వస్థపరచును. కుంటివారిని లేపును,ఆయన ఈ శక్తిని ఉపయోగించెను.

యూదుల పట్టణములలోను, పల్లె ప్రాంతములలోను సుమారుగా

మూడున్నర ఏండ్లు యేసు బోధించుచు గడిపెను. అనేకమంది స్త్రీలును, పురుషులును ఆయనను వెంబడించిరి. కొందరు కుతూహలముచే వెంబడించినను ఇతరులు ఆయన యొద్ద నేర్చుకొనుచుండిరి. అట్టివారే శిష్యులని పిలువబడిరి. వెంబడించిన అనేకుల నుండి పండ్రెండు మందిని పని నిమిత్తమై ప్రత్యేకముగా ఏర్పరచెను. కాల క్రమమున వారే క్రైస్తవ సంఘమునకు నాయకులుగా ఏర్పడిరి.

యేసు ఎక్కువగా ఉపమానములు చెప్పుటద్వారానే బోధించెను. ఒక పాఠము కలిగిన కథలద్వారా యివి వుండెను. అనేకములు సాధారణ జీవిత కార్యములు అనగా "సేద్యపరచుట", లేక "వివాహమును ఏర్పరచుట" అను కార్య క్రమములను గూర్చినవై యున్నది. ఈ బోధనా పద్ధతి కొందరిని ఆయనయొద్దనుండి వెనుదిరుగునట్లు చేసెను.

ఆయన ఏమి చెప్పుచుండెనో వాటి భావము అర్థము చేసుకొనుటకు వారికి మనస్సు లేకుండెను. అయితే కొందరికి ఆయన సందేశము ఎంతో పురికొల్పునదై యుండెను. వారికి అర్థము కాని సమయమున వారు ఆయన యొద్దకు వచ్చి ఆయన చెప్పునదేమని ఆయననడిగినప్పుడు ఆయన వారికి విశదపరచెను. ఈ విధముగా జనసమూహమునుండి ఆయన శిష్యులు వేరుపరచబడినవారైరి.

ఆయన బోధలు ఎంతో సవాలుతోకూడినవై యుండెను. నైతికముగా ఉన్నత ప్రమాణములు కలిగినవారుగా ఆయనను వెంబడించువారు ఉండవలెనని ఆయన కోరెను. ఆ కాలములోనున్న మతాధికారులు తమయొక్క ఆధారములను దేవుని వాక్యముతో కలిపి చెరిపియున్నందున వారిని కూడా ఎదిరించెను. దేవునికి సత్యమే చాల ప్రాముఖ్యమని యేసు విశదపరచెను. ఆయన ఆజ్ఞాపించిన విధముగా సత్యదేవుడు ప్రజలు తన్ను అర్థముచేసుకొని ఆయనకు లోబడి ఆయనయొద్దకు రావలెనని ఆయన కోరుచున్నాడు. దేవుని కనుగొనుట మానవ మనసు పరిధికి అందునది కాదు. అది దేవుడే బయలుపరచునది. ఆయన మార్గమును వెంబడించు వారిని మాత్రమే ఆయన అంగీకరించును. యేసు ఏదో ఒక వేదాంతమును కాక దేవునియొద్దనుండి పొందిన సందేశమునే ప్రజలకు అందించెను. ఈ సందేశమును గైకొనవలెనని వారికి బోధించెను.

ఇటువంటి చిన్న పుస్తకమునందు ఆయన బోధించిన వాటినన్నిటిని వివరించుట సాధ్యముకాదు. ఆయన బోధించిన వాటిని నేర్చుకొనుటకు క్రొత్త నిబంధన చదువుట ఆవశ్యకము. ఆలాగు చేసినచో మీరు రెండు వేల సంవత్సరముల క్రింద ఆయన బోధలు ఎంత పురికొల్పుచు మరియు సవాలుతో కూడినవై యుండెనో ఇప్పుడును అలాగే యున్నవని మీరు తెసుకొందురు.

## ఆయన బోధించిన కొన్ని ముఖ్య సూత్రములు:

1. సృష్టి కర్త ఏకైక దేవుడు మనలను తన పిల్లలవలె మనలను ప్రేమించుచున్నాడు. మనముకూడ ప్రతిగా ఆయనను ప్రేమించవలెనని కోరుచున్నాడు. మరియు ఆయనను తండ్రియని పిలువ ఆహ్వానించుచున్నాడు. ఆయన తెలియబడనివాడును లేక దూరమున నుండువాడును కాడు. మనలో ఒక్కరొక్కరు ఆయనను తెలుసుకొనవలెనని ఆయనతో సమీప సంబంధము కలిగియుండవలెనని కోరుచున్నాడు. (మత్తయి 5:45; యోహాను 17:3; అపొ.కా. 1:15-17; అపొ.కా. 17:23-31 చూడుము).

2. తన ప్రజల యెడల దేవుని ప్రేమకు ప్రతిబింబముగా మనము కూడా ఒకరినొకరము ప్రేమించవలెనని కోరుచున్నాడు. యేసు చెప్పిన బంగారు ఆజ్ఞ మీరు వినియె యుందురు. అదేమనగా మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరువారో ఆలాగుననే మీరును వారికి చేయుడి. (మత్తయి 7:12). మరియు యేసు "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుమని" కూడా చెప్పెను (మత్త. 22:39). మరియు శత్రువులను కూడ మనము ప్రేమించవలెనని చెప్పెను. (మత్తయి 5:44). యేసు చెప్పిన ఈ బోధలు ఆధారముచేసుకొనియే ఒక నిజక్రైస్తవుని జీవితము ఉండవలెను. (గలతీ. 5:17 చూడుము).

3. ఏది సరియైనదో ఏది తప్పిదమో దేవుడు మనకు తెలియజేసెను. తప్పిదము చేయడము పాపము. దానికి శిక్ష మరణము. తప్పిదపు ప్రవర్తన అనగా నరహత్య, దొంగతనము, అబద్ధములాడుట, జారత్వము, హానిచేయుట లేక మోసము చేయుట, కలహము, ఇతరులపై ఆధిపత్యము చేయుట అయివున్నవి. సత్ ప్రవర్తన యధార్థత, ఇతరులయెడల దయచూపుట, సత్యము చెప్పుట, మాట నిలువబెట్టుకొనుట, వివాహము విషయములో నమ్మకత్వము మరియు దేవుని సందేశము ఇతరులతో పంచుకొనుట (ఎఫె. 5:3-7; 1కొరింథీ. 7:9-11; గలతీ 5:19-20 చూడుము).

4. విచారించు దినము ఒకటి వచ్చును. అప్పుడు ప్రజలందరు వారి వారి జీవితములనుబట్టి విచారించబడుదురు. ఎందరు యేసు చెప్పిన మార్గమును తృణీకరించుదురో అట్టి నిత్య మరణము అను శిక్షను పొందుదురు. ఎవరు యేసు క్రీస్తును సంబంధించిరో మరియు నమ్మకముగా ఆయనను వెంబడించిరో వారికి నిత్యజీవము దయచేయబడును. (యోహాను 5:28-29; 2కొరింథీ. 5:9-10 చూడుము).

## పాపపరిహారార్థ బలి

**A sacrifice for sin**

మానవ జాతి యంతయు పాపముచే బహుగా చెడిపోయిన వారు. మనము మానవ మాత్రులము సులభముగా పాపముచేయువారమై యున్నాము. దేవుడు మనకు పాపమును ఎదిరించవలెనని, సరియైనది చేయవలెనని ఆజ్ఞాపించెను, అయితే మనము బలహీనులము. మనము పరిపూర్ణులుగా వుండలేనివారము. మరియు దేవుడు పాపమువల వచ్చు జీతము మరణము అని సెలవిచ్చెను. (రోమా 6:23). కాబట్టి మనము నాశనమునకు నిర్ణయింపబడినవారము. జీవితములో నిరీక్షణకావలసివున్నచో మనము ఈ పరిస్థితినుండి తప్పింపబడవలసి వున్నది. దేవుడు మిగుల న్యాయవంతుడు, అయితే దయా, కనికరములు కలిగినవాడు. పాపమునుండియు, మరణమునుండియు మనము విడిపించబడుటకు యేసు క్రీస్తుద్వారా దేవుడు మనకొక మార్గమును సిద్ధపరచివున్నాడు. మనవలెకాక యేసు పాపములేనివాడు. మనవలె అతడు పాపముచెయ శోధించబడినను శక్తిగల దేవుని కుమారుడైనందున ఆ పాపము ఇచ్ఛలకు లోబడలేదు. యేసు (పాపము లేనివాడై) పరిపూర్ణమైన నీతిమంతుడు. అతడు మనవలె మనుష్యుడైనందువలన పాపమునకు లోనగు మనసు ఆయన కలిగియుండెను. ఆ పాపమునకు లోనగు మనసును అపవాది మరియు యేసు మనవలె మానవ పుత్రుడై వుండెను.

పాత నిబంధన గ్రంథములో దేవుడు, రక్తము చిందించనిదే పాప క్షమాపణలేదని తెలియజేసెను. ఈ సత్యము ననుసరంచియే దేవునికి బలిగా జంతువులు అర్పించెడివారు. ఇట్టి బల్యర్పణ మనలను మరణించతగిన వారమనియు, దేవుడు మన మరణమును కోరుటలో న్యాయవంతుడనియు తెలియజెయుచున్నది. ఇట్టి బలిద్వారా మన పాపము తీసివేయబడుననియు, మనము నీతిమంతులుగా తీర్చబడుట అను దేవుని కృపయైయున్నది.

అయితే ఇట్టి బలుల అర్పణ వాస్తవముగా మానవ పాపములను తీసివేయుట లేదు. అయితే పరిపూర్ణ మానవుడైన యేసుయొక్క బలి తీసివేయగలదు. దేవుని ప్రణాళికలో తన కుమారునిద్వారా పాపమునకు పరిపూర్ణ ప్రాయశ్చిత్తము కలుగవలెననియు, ఈ బలులు రాబోవుచున్న యేసును చూపించునవైయున్నవి.

ఆయన శిష్యులలో ఒకనిచే యేసు అప్పగించబడినవాడై యూదా మతాధికారులద్వారా మరణ శిక్ష విధించబడినవాడాయెను. వారు ఆయనయందు అసూయకలిగినవారై దేవుని ప్రణాళికలో వారును పాత్రధారులమైయున్నామని గ్రహించలేదు. వారు రోమా అధికారిని క్రీస్తును సిలువకప్పగించుమని కోరుకొనిరి. సిలువ వేయుట అను ఈ పద్ధతి ఆ దినములలో నేరస్థులను శిక్షించుట సాధారనమై

యుండెను. శిక్షవిధించబడిన వారు ఒక స్థంభమునకు మేకులతో దిగగొట్టబడి లేక కటజ్జబడియు మరణపర్యాంతము ఆలాగున ఉంచెడివారు. కొన్ని సార్లు ఆ స్థంభము అడ్డు కర్రను గూడా కలిగియుండెను. ఇట్టి అడ్డు కర్ర క్రీస్తు సిలువకు వుండెనో లేదో మనకు తెలియదు, గాని ఆ స్థంభమునకు కాళ్ళు చేతులలో మేకులు కొట్టబడినవాడై అనేక గంటలు చనిపోవు వరకు ఆలాగు వ్రేలాడదీయబడి యుండెను.

ఇట్టి వేదనకరమైన మరణముద్వారా దేవుడు ప్రజలను ఏలాగు రక్షించునో అనునది అనేకులకు గ్రహింప సాధ్యముకానిదై యుండెను. క్రొత్త నిబంధన మనకు తెలియజేయునదేమనగా ఎప్పుడైతే మానవులు ఆయన మరణమునందు ఏకీభవింతురో అప్పుడు ఆయన బలియాగము మన పాపములను కడిగివేయును. మనము దేవునినుండి క్షమాపణ పొందుచున్నాము క్రీస్తునందు మన విశ్వాసమునుబట్టి ఆయన నీతిననుసరించి మనము నీతివంతులముగా లెక్కించబడుచున్నాము. ఒకవేళ క్రీస్తు చనిపోయి యున్నచో ఈ రక్షణ మనకు సాధ్యమయ్యెడిది కాదు. అయితే యేసు మరణములోనే వుండిపోలేదు.

## పునరుత్థానము

**The resurrection**

ఒకవేళ పాపపు జీతము మరణమైనచో (రోమా 6:23), నీతి ఫలితము కూడా మరణమైయుండెడిది. క్రీస్తు నందు పాపనియమము వున్నందున ఆయనలో సాతానుడు వున్నవాడై ఆయన మానవుడుగా చనిపోవుట సరియే. అయితే క్రీస్తు పాపముచేయనివాడైనందున పాపులవలె ఆయన నశించుట సరికాదు. అందువలన దేవుడు ఆయనను మరణమునుండి లేపెను. దీనినే "పునరుత్థానము" అందురు.

ఆయన మరణించినప్పుడు పాపముచేయు మనముకూడా ఆయనతోపాటు మరణించితిమి. ఆయన లేపబడినప్పుడు ఇకయెంత మాత్రమును పాపపు యిచ్ఛయు మరణమును లేనివాడైయుండెను. ఇప్పుడు ఆయన నిత్యుడై అనగా నిత్యము జీవించువాడుగానున్నాడు. క్రీస్తుయొక్క మరణము మరియు పునరుత్థానము ఒక గొప్ప విజయమును దయచేసెను. మానవ చరిత్రలో మొట్టమొదటి సారిగా మరణము ఓడించబడెను. తన జీవిత కాలమంతయు యేసు పాపమును ఓడించెను. ఇప్పుడు పాపముచేయు శోధన మరణించినదై, ఆయన సదాకాలము జీవించువాడైయుండెను. క్రీస్తు దేవుని కుమారుడని, ఆయన చెప్పినదంతయు సత్యమని, ఆయన తిరిగి లేచుట ఒక గొప్ప సూచనయై యున్నది. అది మనకందరికి ఒక నిరీక్షణా జ్యోతిగానున్నది. క్రీస్తు పాపమును, మరణమును జయించెను. మరియు దేవుని కృపవలన ఆయన విజయము మన విజయముగా మార్చబడుచున్నది.

నీటియందు బాప్తిస్మము పొందుటద్వారా (మునుగుటద్వారా) ఒక వ్యక్తి క్రైస్తవుడు కాగలుగుచున్నాడు. ఇది కేవలము ఒక ఆచారము కాదు. మనము మాట్లాడుకొనుచున్న అన్ని విషయములకు సంబధించినదై యున్నది.

1. బాప్తిస్మము పాతిపెట్టబడుటకు మరియు పునరుత్థానమునకు సాదృశ్యమైయున్నది. ఇట్టి క్రమము మనమును మరణించుట, పాతిపెట్టబడుట అనుదానికి సాదృశ్యమై, నూతన జీవము విషయమై తిరిగి లేపబడుచున్నాము. మనలో పాపనియమము ఇంకను మనము కలిగియున్నను సాదృశ్యముగా దానిని చంపివేసినవారము. మనమింకను మానవ మాత్రులమైయున్నను, క్రీస్తును సేవించుటకు ఒక నూతన జీవితమును ప్రారంభించువారము. ఆలాగుననే నూతనమైన రీతిగా మనము నడచుకొనబద్ధులమైయున్నాము. (రోమా 6:4).

2. బాప్తిస్మము పొందుటద్వారా మనము మరణమునకు తగిన వారమని అంగీకరించుచు మనకు రక్షణ అవసరమైయున్నదని ఒప్పుకొనుచు, పాపమునుండి మరణమునుండి రక్షించబడుటకు ఒకే మార్గము క్రీస్తు బల్యర్పణద్వారా అని గుర్తించుచున్నాము.

నమ్మి బాప్తిస్మము పొందువాడు రక్షింపబడును. (మార్కు 16:16).

3. మన బాప్తిస్మము దేవునియందు మన విశ్వాసము మరియు ఆయన అనుగ్రహించు రక్షణను తెలియజేయుచున్నది. దేవుడు కృపచేత మన విశ్వాసమును బట్టి మనలను నీతిమంతులనుగా ఎంచుచున్నాడు. మన పాపములు కడుగబడినవై మరియు నీటియందు ముంచబడుట అనునది దేవుని దృష్టిలో శుద్ధిచేయబడిన వారముగా కనబడుచున్నాము. బాప్తిస్మమందు ఆయనతోకూడా పాతిపెట్టబడినవారమై.... అతిక్రమములన్నియు క్షమించబడినవారై (కొలొస్స 2:12-13).

4. బాప్తిస్మము పొందుట అనునది దేవుడు మనలను వాస్తవమైన మరణమునుండి రక్షించును అనుదానికి సూచనగావున్నది. క్రీస్తువలె మనముకూడ నిత్యత్వముకై లేపబడుదుము. ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైయుందుము. (రోమా 6:5).

## దేవునికిని మానవునికిని మధ్యవర్తి
## Mediator between God and man

యేసు మరణమునుండి లేపబడిన తరువాత సుమారుగా ఆరు వారములు తన శిష్యులతో గడిపెను. ఆయన ఇతరులెవ్వరికిని బయలుపరచుకొనక తానేర్పరచుకొనిన పండ్రెండు మంది సాక్షులకే అగపరచుకొనెను. సుమారు ఐదువందల మంది జనమునకు కూడా ఆయన సజీవునిగా కనబడెను.

రక్షణనుగూర్చిన సువార్త (శుభవార్త)ను అందరికి తెలియజేయు పనిలో ఉండవలెనని యేసు తన శిష్యులను బోధించెను. దేవుని సందేశమును యావత్ ప్రపంచమునకు తీసుకొని వెళ్ళుదురను దానికి సూచనగా వారు పరిశుద్ధాత్మను – దేవుని శక్తిని పొందుదురని తెలియజేసెను. తరువాత శిష్యులు చూచుచుండగనే పరలొకమునకు ఆరోహణమై వెళ్ళెను. క్రీస్తు ఇప్పుడు తన తండ్రియైన దేవుని యొద్దనే పరలోకములోవున్నాడు. తన్ను వెంబడించిన వారికి తాను చేసిన బోధను వారు చేయనప్పగించెను. ఇప్పుడు ఆయన మన నిమిత్తమై యాజకుడుగా పరిచర్య నిర్వహించుచున్నాడు.

దేవునికిని మానవాళికిని మధ్యవర్తిగా పరిచర్య జరిగించువాడే యాజకుడు. ఆరాధించుటకు వచ్చిన వారి పక్షముగా బలులను అర్పించుట యాజకుని విధియైయున్నది. పాత నిబంధన కాలములో జంతువులను బలిగా యాజకులు అర్పించెడివారు. అట్టి బలులు రాబోవుచున్న ఒక గొప్ప బల్యర్పణను సూచించుచున్నది. ఆ విధముగనే ఆ యాజకులును రాబోవుచున్న యేసు క్రీస్తు అను గొప్ప యాజకుని సూచించుచున్నారు.

క్రీస్తు ఈ దినమున దేవుని సన్నిధిలో మన పక్షమున నిలుచు న్యాయవాదియైయున్నాడు. మనయొక్క పాపము మర్త్యులమైన మన స్థితి మనలను దేవునినుండి వేరుపరచుచున్నది. మనలను దేవునితో సమాధానపరచుటయే ఇప్పుడు క్రీస్తు చేయుచున్న పని. దేవుడు మనలను ప్రేమించుచున్నందున మరియు క్రీస్తు పరిపూర్ణ న్యాయవాదియై యున్నందునను దేవుడు మనలను అంగీకరించుచున్నాడు. క్రీస్తు ఆయన నీతినిబట్టి మన విషయమై వాదించుటకు అనుమతి పొందినవాడైనందున మనలను రక్షించుటకు తగినవాడైయున్నాడు. దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే, ఆయన క్రీస్తు యేసు అను నరుడు (1తిమోతి. 2:5).

## క్రైస్తవత్వ వ్యాప్తి
## The spread of Christianity

యేసు తండ్రియొద్దకు ఆరోహణమైన తరువాత శిష్యులు “సువార్తను ప్రకటించుడి” అను ఆజ్ఞకు విధేయులైరి. నడిపించుచున్న శిష్యులు అపొస్తలులుగా పిలువబడిరి. అనగా ఒక పనిని చేయపంపబడినవారని అర్థము. తన పనిని చేయుటకై యేసు తానే వారిని ప్రత్యేకముగా పంపెను.

యేసు తన మరణమునకు ముందు, ఇప్పుడు ఇశ్రాయేలు అను దేశమును దాటి ఆవలకు వెళ్ళలేదు. అయితే యూదులకు మాత్రమే రక్షణ కలుగవలెనని దేవుని సంకల్పము కాదు. అబ్రాహాము నమ్మకస్థుడైవున్నందున దేవుడు తన కార్యమును యూదులద్వారా జరిగించుకొనెను. అయితే యేసుద్వారా దేవుని సమీపించిన ప్రతివానికి రక్షణ కలుగును.

యేసు క్రీస్తునందు రక్షణ అను సువార్తను ప్రకటించుచు రోమా సామ్రాజ్యమంతయు అపొస్తలులు సంచరించిరి. వారు పరిశుద్ధాత్మ శక్తిని కలిగివున్నందున క్రీస్తువలె అద్భుత క్రియలు చేయుచుండిరి. ఇది వారు కేవలము కథలు చెప్పువారుగా కాక కార్యములు జరిగించువారని తెలియబడెను. వారు పునరుత్థానమునకు ప్రత్యక్ష సాక్షులు అయినందున దేవుడు ప్రజలను నిజముగా రక్షించుచున్నాడను దానికి ఇది ఋజువునైయున్నది.

ఈ బోధను అనేకులు అంగీకరించిరి. వారు ఈ సందేశమును నమ్మి పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిరి. ఈ విధముగా క్రైస్తవత్వము ప్రారంభమాయెను. షీఘ్రముగనే అనేక క్రైస్తవ సంఘములయెడల వ్యాపించెను. ఈ నూతన మతము వ్యాప్తిచెందుట రోమా ప్రభుత్వమునకు గిట్టనిదై యుండెను. రాజకీయముగా ఇది వారికి యిబ్బంది కలుగజేయునని భావించి క్రైస్తవులను హింసించుట మొదలు పెట్టిరి. అనేకులు చంపబడిరి. అయితే సువార్త విరివిగా వ్యాపించెను.

అపొస్తలుడు అక్కడ వుండి ఇవ్వగలిగినప్పుడు నూతన విశ్వాసులును కొంత పరిశుద్ధాత్మ శక్తిని పొందగలుగుచుండిరి. అయితే ఇట్టి శక్తిని అపొస్తలు తప్ప ఇతరులెవ్వరును యివ్వగలిగిన స్థితిలో వుండలేదు. ఈ వార్త మనమును వ్యతిరేకించువారిచేత ఒకరి తరువాత ఒకరు అపొస్తలులు చంపబడిరి. కాలక్రమమున పరిశుద్ధాత్మ శక్తులను కలిగిన వారందరును చనిపోయిరి. అయితే క్రొత్తదియు మరియు స్థిరమైన మార్గము ఈ సందేశము దేవుని యొద్దనుండి వచ్చినదని తెలియబడుటకు అనుగ్రహించబడెను. అపొస్తలులును మరియు కొందరు ఆత్మ శక్తిగలిగినవారును దేవుని నుండి సందేశమును పొందినవారై వాటిని గ్రంథస్థముచేసిరి. వారు యేసుయొక్క బోధలను, ఆయన జీవిత కాలములో జరిగిన సంఘటనలను విభజించిరి. అపొస్తలులు చేసిన కార్యములను కూడ వారు వ్రాసిరి. క్రైస్తవ బోధను కలిగియున్న పత్రికలను కూడ వారు వ్రాసిరి. ఇది కలిగినదే క్రొత్త నిబంధన. పాత నిబంధన సంబంధమగు హెబ్రీ లేఖనములవలె యివి కూడ దేవప్రేరేపితులై వ్రాయబడిన దేవుని వాక్యములైయున్నవి. దైవావేశము కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది. (2తిమోతి. 3:16). అపొస్తలులందరును చనిపోయిరి. అయితే సుమారు 2000 యేండ్లనుండి వారి వ్రాతలు కలిగివున్న క్రొత్త నిబంధన మనకు ఇప్పటికిని బోధించుచున్నవి.

## యేసు తిరిగి వచ్చును

**Jesus will return**

యేసు పరలోకమునకు ఆరోహణమైనప్పుడు తేరిచూచుచున్న శిష్యులతో దేవదూతలు మాటలాడిరి. వారు తెలియజేసినదేమనగా మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈ యేసే వీరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి. (అది.కా. 1:11).

దేవునిద్వారా వాగ్దానము చేయబడిన దీని అంతటిలో యేసు ఎక్కువ భాగము నెరవేర్చెను. ఆయన పాపమును, మరణమును జయించి ప్రతివారి ఆశీర్వాదమునకు కారకుడాయెను. అయితే రాజుగా చేయబడుట అను వాగ్దానము ఆయన యందు ఇంకను నెరవేర్చబడలేదు.

పాత నిబంధనలోని మరియు క్రొత్త నిబంధనలోని అనేక ప్రవచనములు భూప్రపంచమంతటిని మెస్సియా రాజుగా యేలునని చెప్పబడియున్నది. శిష్యులైతే తమకాలములోనే అప్పుడే ఇది నెరవేర్చబడునని కనిపెట్టుచుండిరి. అయితే

ఇదితరువాత జరుగుననని తెలియజేయబడెను. (అపొ.కా. 1:6-7 చూడుము).

మిగతా వాగ్దానములను నెరవేర్చుటకు యేసు తిరిగి వచ్చునని అపొస్తలులు బోధించిరి. ఆయన తిరిగి వచ్చునప్పుడు అనేక కార్యములు చేయునని సత్యవేదము తెలుపుచున్నది.

1. ఆయన దూతలను పంపి మృతులను లేపుననియు ఇంకను జీవించుచున్న తన అనుచరులతో వారిని సమకూర్చును. (మత్త. 24:31; 1థెస్స. 4:16 చూడుము).

2. సమకూర్చబడిన వారందరు తీర్పు తీర్చబడుదురు. ఎవరు నమ్మకస్థులు మరియు విధేయులో మరియు ఎవరు అట్టి వారు కారో యేసు నిర్ణయించును. నమ్మకమైనవారు నిత్యజీవము అను బహుమానము పొందుదురు. అపనమ్మకస్థులు నిత్యమరణము అను శిక్షవిధించబడుదురు. (యోహాను 5:28-29; 2థెస్స. 1:9 చూడుము).

3. నిజ దేవుడైన తండ్రి పరముగా యేసు భూలోకమంతటిని పరిపాలించును. అందరు ఆయనను ఆహ్వానించరు అయితే యదిరించిన వారిని ఆయన జయించును, మరియు లోకము దేవుని జ్ఞానముతో మరియు ఆయన మహిమతో నింపబడును. (దాని. 7:14; ప్రకటన 5:10 చూడుము).

4. రాజుగా యేసు పరిపూర్ణ న్యాయముతో పరిపాలించును ఆయన ప్రభుత్వములో అవనీతి ఏమాత్రమును ఉండదు. బాధ, యుద్ధములు, వ్యాధులు, మరియు మరణము తగ్గించబడును. మరియు క్రమక్రమముగ అవి తొలగించబడును. ఆయన పరిపాలన పాప సంబంధమైన ప్రతి దానిని తొలగింపబడువరకు కొనసాగును. చివరిగా మరణముకూడా తొలగించబడును. ఇట్టి సమయమున అవిధేయులెవరును వుండరు. ఆ తరువాత యేసు రాజ్యమును తన తండ్రికి అప్పగించును. (1కొరింథీ. 15:24-28; ప్రకటన 21:1-8 చూడుము).

వాస్తవముగా యేసు ఎప్పుడు తిరిగి వచ్చునో మనకు తెలియదు. (మార్కు 13:32 చూడుము). అయితే అన్ని సమయములలో ఆయన రాకడకు సిద్ధముగా ఉండవలెనని యేసు బోధించెను. ఆయన రాకడకు ముందు జరుగు సూచనలను యేసు మనకు తెలియజేసెను. మరియు అట్టి సంఘటనలు చాలా జరుగుట ఇప్పుడు మనము చూచుచున్నాము. వాటిలో ఒకటి యేమనగా - యూదా ప్రజలు తమ స్వదేశమైన ఇశ్రాయేలునకు తిరిగి వచ్చుటయే. ఈ సూచనలు గమనించు క్రైస్తవులు బహుగా ఆశ్చర్య చకితులై, యేసు యొక్క రాకడ బహు సమీపమైయున్నదని గుర్తించగలుగుచున్నారు. నిత్య తీర్పు వాగ్దానము అనగా బాధ లేనటువంటి సుందర ప్రపంచము సమాధానము మరియు శాంతముతో కూడిన రాజ్యము బహు సమీపమునయున్నదని అగుపడుచున్నది.

ఆలస్యముకాక ముందే, ఇప్పుడే నీవు అతని శిష్యుడవు కావలెనని యేసు పిలుచుచుచున్నాడు. నీవు పాపివని రక్షణ అవసరత ఉన్నదని ఒప్పుకొనుచు ప్రార్థించుమని కోరుతున్నాడు. ఒకే నిజమైన దేవుని ఆ జీవమును చేరుకొను ఒకే నిజమైన మార్గము నీవు గ్రహించుటకు ఆయన చెప్పు మాటలు నీవు వినవలెనని ఆయన కోరుచున్నాడు. నీవింతవరకు జీవించిన జీవితమును విడిచిపెట్టి ఆయనకు లోబడవలెనని ఆయన అడుగుచున్నాడు. నిత్యజీవమును అనుగ్రహించు నిరీక్షణను ఆయన నీకిచ్చుటకును సిద్ధముగావున్నాడు. దానిని నిర్లక్ష్యపెట్టినవారు నిత్యమరణము నొందుదురనియు హెచ్చరించుచున్నాడు.

బైబిలు గ్రంథమును చదువుటద్వారా మీరు ఇంకను క్రీస్తును గూర్చి మరియు నిత్యజీవపు నిరీక్షణనుగూర్చి మరి ఎక్కువగా తెలుసుకొందురు. క్రిస్టడెల్ఫియన్‌లు, (క్రీస్తునందు సహోదరులు మరియు సహోదరీలు అని అర్థమిచ్చు పదము) అనగా ఈ చిరు పుస్తకమును ముద్రించినవారు మీకు సహాయకరముగా అందుబాటులో వున్నారు. మీకు కొన్ని సందేహములు కలవని దేవుడు గ్రహించి, వాటికి సమాధానములు యిచ్చుటకు ఆయన వాక్యమును మరియు ఇప్పటికే క్రీస్తులోనికి వచ్చినవారిని ఏర్పరచెను. "నేనే మార్గమును నేనే సత్యమును మరియు జీవమునని" యేసు తన శిష్యులతో చెప్పెను.

(యోహాను 14:6).

మీరింకను చదువుచుండగా ఆయన యందు విశ్వాసముంచుటకు మంచి కారణముకలదని మీరు గ్రహించుదురు.

పాల్ జిల్‌మార్

**ప్రశ్నలు:**

**Questions:**

1. యేసును గూర్చిన సమాచారము మనమెక్కడ నుండి పొందగలము?
2. ప్రత్యేక కుమారునిగూర్చి ఎవరు వాగ్దానములను పొందిరి?
3. "క్రీస్తు" అనగా అర్థమేమి? అది ఎందుకు క్రీస్తుకు అన్వయింపబడెను?
4. యేసు తల్లిదండ్రులెవరు?
5. యేసు యొక్క బోధలోని కొన్ని ముఖ్యాంశములేవి?
6. యేసు ఏ విధముగా పాపముపై విజయమొందెను?
7. ఆయన ఏ విధముగా మరణమును జయించెను?
8. ఆయన విజయమునందు ఏ విధముగా మనము భాగము కలిగి ఉండగలము?
9. యేసు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు?
10. యేసు ఇప్పుడు యేమి చేయుచున్నాడు?
11. క్రీస్తునుగూర్చి ఏ వాగ్దానములు ఇంకను నెరవేర్చబడలేదు?
12. అంతిమముగా అవి ఎట్లు నెరవేర్చబడును?

చివరి భాగమున యివ్వబడిన అడ్రస్సుకు వీటి జవాబులు పంపండి. క్రిస్టడెల్ఫియన్లు (క్రీస్తునందు సహోదర సహోదరీలు) ఉచితముగా బైబిలు మాస పత్రిక అనగా *(Great News for the World)* "గ్రేట్ న్యూస్ ఫర్ ది వర్ల్డ్" మరియు అనేక బైబిలు అంశములపై ఆధారపడిన పుస్తకములు మీకి అందించగలరు.

దయచేసి వివరములకొరకు మాకు వ్రాయగలరు.

## యేసు ఎవరు?

ఇది ఒక సాధారణమైన ప్రశ్న, అయినను స్పష్టమైన జవాబిచ్చుటకు కష్టతరమైయున్నది. యేసు ఎవరో చెప్పబడు అనేక అభిప్రాయములున్నవి. అయితే స్పష్టమైన జవాబు ఒక చోట ఉన్నది – పరిశుద్ధ గ్రంథము.

ఈ చిన్న పుస్తకముద్వారా "పాల్ జిల్‌మార్" గారు సులభముగా అర్థమిచ్చు పదములను వాడి బైబిలు గ్రంథమునందు యేసు ఎవరనియు ఈ దినమున మీకొరకు ఏమిచేయగలడనియు అను దాని విషయమై సులభతరమైన బోధను అందజేయుచున్నారు.

ఈ క్రింద తెలుపబడిన వాటి విషయమై క్రింది అడ్రస్సునకు దయచేసి వ్రాయండి.

* ఉచిత బైబిల్ మాస పత్రిక
* బైబిల్ ఉత్తర ప్రత్యుత్తర కోర్సు
* మీ చుట్టుప్రక్కలో జరుగు బైబిల్ కూటముల వివరములు.

# యేసు ఎవరు?

**Who is Jesus?**

రచయిత: పాల్ జిల్‌మర్

by Paul Zilmer

మా చిరునామా:

***ప్రింట్‌ల్యాండ్ పబ్లిషర్స్***

***జి.పి.ఓ. బాక్స్ – 159,***

***హైదరాబాదు – 500 001, ఆ.ప్ర., ఇండియా.***